# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 26-05-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు వైయస్సార్ జిల్లాలో జరిగే టిడిపి మహానాడు కార్యక్రమంలో పాల్గొంటారు.**
2. **ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.**
3. **రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.**
4. **ప్రతి ఒక్కరి జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణ బాబు కోరారు.**
5. **తూర్పు గోదావరి జిల్లాలో ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు.**

==========================

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపటి నుంచి వైయస్సార్ జిల్లాలో పర్యటిస్తారు. ఇందులో భాగంగా అక్కడ నిర్వహించనున్న తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొంటారు. 'సుస్థిర ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర కల సాకారం' అనే ఇతివృత్తంతో 3రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. మహానాడులో భాగంగా ముఖ్యమంత్రి మై టీడీపీ యాప్ ను సభలో ఆవిష్కరించి... రేపు ప్రారంభోపన్యాసం చేస్తారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ ..23 సెకన్లు

---

ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమిళనాడులోని చెన్నైలో నిర్వహించిన వన్ నేషన్ - వన్ ఎలక్షన్ సదస్సులో ఆయన ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... తరచూ ఎన్నికలు జరగడంవల్ల సమయం వృధా అవుతుందని.. ఇది అభివృద్ధికి ఆటంకంగా మారుతున్న కాలానికి పరిస్థితులకు అనుగుణంగా చట్టాల్లోనూ మార్పు రావాలని తెలిపారు.

---

రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాజమహేంద్రవరంలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఉన్న సహజ సిద్ధమైన ప్రకృతి ప్రాంతాలు, చారిత్రక కట్టడాలను ప్రపంచానికి తెలియజేసేలా పర్యాటక విధానాన్ని తీసుకువచ్చామని పేర్కొంటూ..

..వాయిస్.. 28 సెకన్లు

---------------------------

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర–2025 పేరుతో నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, ఏలూరు, తూర్పుగోదావరి, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో నిర్వహించిన యోగా కార్యక్రమాల్లో పలువురు అధికారులు పాల్గొని యోగాసనాలను వేశారు. రాష్ట్రవ్యాప్తంగా యోగాకు ప్రచారం కల్పించేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

---------------------------

ప్రతి ఒక్కరి జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు కోరారు. యోగాంధ్ర 2025 ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈరోజు విజయవాడ బిఆర్ టి ఎస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన యోగాసనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు జి.లక్ష్మీశతో కలిసి ఆసనాలను వేశారు. యోగాభ్యాసం పట్ల ప్రజలలో అవగాహన పెంచాలనే లక్ష్యంతో యోగాంధ్ర పేరిట నెల రోజులు పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కృష్ణ బాబు తెలియజేస్తూ,

వాయిస్…35 సెకన్లు

---------------------------

రాష్ట్రంలో కోవిడ్ కేసుల విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్.టి. కృష్ణ బాబు ఆదేశించారు. కోవిడ్ అంశంపై అధికారులతో ఆయన నిన్న విజయవాడలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ బాబు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 257 కేసులు నమోదయ్యాని, ఇందులో రాష్ట్రంలో మూడు కేసులు ఉన్నాయని చెప్పారు. నమోదైన కేసుల్లో స్వల్ప లక్షణాలు ఉన్నాయని తెలిపారు.

---------------------------

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉన్నామని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్– స్విమ్స్ డైరెక్టర్ ఆర్.వి.కుమార్ తెలిపారు. తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో ఆయన ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఆర్టీపీసీఆర్ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. పిపిఈ కిట్లు, ప్రత్యేక వార్డును అందుబాటులో ఉంచామని తెలుపుతూ..

..వాయిస్.. 31 సెకన్లు

---------------------------

ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా, భారత సైనికుల పరాక్రమానికి దేశం గౌరవ వందనం తెలుపుతోంది. సాయుధ దళాలకు సంఘీభావంగా, ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా 1965 భారత్–పాక్ యుద్ధంలో అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించి వీర మరణం పొందిన హవల్దార్ అబ్దుల్ హమీద్ గురించి ఈ రోజు తెలుసుకుందాం.

..వాయిస్...30 సెకన్లు

కాగా.. ఆపరేషన్ సిందూర్ తో పాటు పాకిస్తాన్ సీమాంత ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏడు అఖిల పక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు ఫ్రాన్స్, యునెటెడ్ కింగ్‌డమ్, ఇటలీ, డెన్మార్క్, జర్మనీ, ఐరోపా దేశాల్లో పర్యటిస్తున్నారు. అమెరికాలోని న్యూయార్క్‌లో కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శశి థరూర్, బహ్రెయ్‌లో బీజేపీ ఎంపి బైజయంత్ జై పాండా, దక్షిణ కొరియాలో జె.డి.యు. ఎంపి సంజయ్ ఝా, ఖతార్‌లో ఎన్.సి.పి. ఎంపీ సుప్రియా సూలే ఆయా దేశాల ప్రతినిధులకు వివరించారు. కాగా... ఈ బృందాలు జూన్ 8న భారత్‌కు తిరిగి రానున్నాయి.

---------------------------

తూర్పు గోదావరి జిల్లాలో ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాజమహేంద్రవరం కొంతమూరు వద్ద లారీ, కారు ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో కారులో ఐదుగురు ప్రయాణికులు ఉన్నారని .. మృతుల్లో ఇద్దరు మహిళలున్నారని, క్షతగాత్రుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామనని పోలీసులు తెలిపారు.

---------------------------

నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ప్రవేశించాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఈరోజు, రేపు, తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి జి.లక్ష్మి పేర్కొంటూ...

వాయిస్...28 సెకన్లు

=====================